www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 150 | గురువారం | 17 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

### ఇన్ఫినిటీ మాల్ లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం



3

## వక్ఫ్ పిటిషన్లపై సుప్రీం కీలక వ్యాఖ్యలు




తొలిఅడుగు, న్యూఢిల్లీ : తాజాగా భారత సర్కారు ఆమోదించిన వక్ఫ్ సవరణ చట్టం అమలుకు వ్యతిరేకంగా దాఖలైన 73 పిటిషన్లపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. తదుపరి విచారణను రేపటి మధ్యాహ్నానికి వాయిదా వేసింది. అయితే, పిటిషన్ దార్లు కోరినట్టు వక్ఫ్ సవరణ చట్టం అమలుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. విచారణలో భాగంగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ప్రతివాదులందరికీ సీజేఐ(చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా)

2

### ట్రంప్ హత్యకు డబ్బివ్వలేదనీ..

## తల్లిదండ్రులను చంపేశాడు



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: అమెరికాలోని విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో 17 ఏళ్ల నికితా కాసాప్ అనే కుర్రాడు ఈ ఏడాది ఫిబ్రవరి 28నలో తల్లి టటియానా కాసాప్ (35), స్టెప్ ఫాదర్ డోనాల్డ్ మేయర్ (51)ను హత్య చేశాడు. ఇంట్లో ఉన్న తల్లిదండ్రులను తుపాకీతో కాల్చి చంపాడు. అయితే మేయర్ జాబ్‌కు హాజరు కాకపోవడం, కాసాప్ దాదాపు 2 వారాల పాటు స్కూల్‌కు వెళ్లకపోవడంతో తనిఖీ కోసం

2

### ప్రియుడితో కలిసి

## భర్తను హత్య



తొలిఅడుగు, హర్యాణా : లేడీ యూట్యూబర్ ప్రియుడితో కలిసి భర్తను దారుణంగా హత్య చేసింది. ఈ ఘటన హరియాణాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హర్యానాలోని భివానీలో కాపురం ఉంటున్న యూట్యూబర్ రవీనా, ప్రవీణ్ (35)లకు 2017లో వివాహం జరిగింది. వీరికి ఆరేళ్ల కుమారుడు ఉన్నాడు. అయితే రవీనాకు రెండేళ్ల క్రితం

2

## చిక్కుల్లో.. స్మితా సబర్వాల్






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువత అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే.

- హెచ్ సీయూ భూములపై తప్పుడు ప్రచారం చేసినందుకు.. ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్‌కు పోలీసుల నోటీసులు
- ఈ ఘటన ప్రస్తుతం పొలిటికల్స్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ గా మారింది.

తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ చిక్కుల్లో పడ్డారు. తెలంగాణ పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న హాయ్ హైదరాబాద్ అనే ఎక్స్ హ్యాండిల్ పోస్టు చేసిన గిబ్లీ ఫొటోను స్మిత రీపోస్ట్ చేశారు. అందులో హెచ్‌సీయూ మష్రూమ్ రాక్ ఎదుట భారీగా బుల్డోజర్లు ఉన్నట్లు ఉంది. అలాగే వాటి ముందు నెమలి, జింకలు ఉన్నాయి. ఈ పోస్టుని ఐఏఎస్ స్మితా సబర్వాల్ తన ఎక్స్ ఖాతాలో రీపోస్టు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఫేక్ ఫొటోగా తేల్చారు. ఈ మేరకు బి.ఎన్.ఎస్ 179 సెక్షన్ కింద నోటీసులు అందించారు.కాగా, కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి పెద్దఎత్తున వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. 400 ఎకరాల భూముల్లో చెట్లు తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నించగా.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులు అడ్డుకున్నారు. ఈ మేరకు పెద్దఎత్తున ఉద్రక్తతలు చోటు చేసుకున్నాయి. దీనిపై పలువురు హైకోర్టు,

2

### 234 నియోజకవర్గాల్లో

## విజయ్ సేన సర్వే



### - ఇంటింటి సర్వే చేస్తున్న నేతలు

తొలిఅడుగు, చెన్నై: అగ్రహీరో విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం విజయావకాశాలు, మా పార్టీ అధినేతపై నమ్మకం ఎంత, డీఎంకే పాలనలో లోటుపాట్లు తదితర అంశాలపై టీవీకే మహిళా నేతలు ఇంటింటి సర్వేలో నిమగ్నమయ్యారు. రాష్ట్రంలోని 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని

2

## భారీగా పట్టుబడ్డ డ్రగ్స్



తొలిఅడుగు, హైదరాబాద్ : డ్రగ్స్ సరఫరాను నిర్మూలించేందుకు పోలీసులు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సోదాలతో డ్రగ్స్ సరఫరా చేసే వారి గుండెల్లో గుబులు పుట్టిస్తూనే ఉన్నారు. తెలంగాణను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. పక్కా

2

## జపాన్ చేరుకున్న సీఎం

- ఘనస్వాగతం పలికిన ప్రవాస తెలంగాణ వాసులు
- భారత ఎంబసీలో రేవంత్ బృందానికి విందు
- రాయబారి షిబు జార్జ్‌తో ముఖ్యమంత్రి భేటీ
- నేడు హైదరాబాద్ మెట్రోపై జైకాతో సమావేశం



తొలిఅడుగు, హైదరాబాద్ : పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా జపాన్‌కు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం బుధవారం ఉదయం టోక్యోకు చేరుకుంది. వారికి విమానాశ్రయంలో అక్కడి ప్రవాస తెలంగాణవాసులు, తెలంగాణ పారిశ్రామికవేత్తలు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితోపాటు హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, టీజీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఈవో మధుసూదన్‌తోపాటు పలువురు అధికారులు ఈ బృందంలో ఉన్నారు. వీరికి జపాన్‌లోని భారత రాయబారి షిబు జార్జ్ బుధవారం విందు ఇచ్చారు. వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన టోక్యోలోని ఇండియా హౌస్‌లో జరిగిన ఈ విందుకు కాంగ్రెస్ ఎంపీ రఘువీరారెడ్డితోపాటు తమిళనాడు నుంచి వెళ్లిన డీఎంకే ఎంపీలు కనిమొళి, నెపోలియన్ కూడా హాజరయ్యారు. విందు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమిళనాడు ఎంపీలతో పలు అంశాలపై మాట్లాడారు. రాయబారి షిబు జార్జ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



2

### భూ భారతి చట్టం ప్రారంభంపై

## మంత్రి కీలక ప్రకటన



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో పలు రకాల భూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించనుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో రేపటి (ఏప్రిల్ 17) నుంచి ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ చట్టం ద్వారా, భూముల సంబంధిత వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ భారతి చట్టం, తెలంగాణలో భూముల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం, రాష్ట్రంలోని పలు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి.

# తల్లిదండ్రులను చంపేశాడు

**మొదటిపేజీ తరువాయి** వచ్చిన అధికారులకు ఇంట్లో తల్లిదండ్రుల మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిలో ఉండటం చూసి పోలీసులకు సమాచారం అందించారు. హత్య అనంతరం 14 వేల డాలర్ల నగదు, పాస్‌పోర్ట్‌లు, ఇంట్లోని పెంపుడు కుక్కతో కుమారుడు నికితా కాసాప్ పారిపోయినట్లు అధికారులు గుర్తించారు. గత నెలలో అతన్ని కాన్సాస్‌లో అరెస్టు చేశారు. తల్లిదండ్రులను హత్య చేసిన యువకుడు కాపాస్‌ను పోలీసులు ప్రశ్నించగా.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేయడానికి, అతడి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి డబ్బులు కావాలని తల్లిదండ్రులను అడిగానని, వారు ఇచ్చేందుకు నిరాకరించడంతో హత్య చేశానని తెలిపాడు. ఈ మేరకు పేర్కొంటూ వారు ఫెడరల్ వారెంట్ జారీ చేశారు. ఒక మిలియన్ డాలర్ల బాండ్‌పై వౌకేషా కౌంటీ జైలులో కాసాప్‌ను నిర్బంధంలో ఉంచారు. వచ్చే నెలలో కోర్టులో విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ క్రమంలో శుక్రవారం విడుదల చేసిన వారెంట్‌లో వివరాలను కౌంటీ ప్రాసిక్యూటర్లు మీడియాకు తెలిపారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య

**మొదటిపేజీ తరువాయి** క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రేమ్‌నగర్‌కు చెందిన యూట్యూబర్ సురేశ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అదికాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. రవీనా తరచూ వీడియోలు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుండేది. రవీనా, ప్రియుడు సురేష్ తో కలిసి సోషల్ మీడియోలో వీడియోలు చేయడం కుటుంబంలో ఎవరికీ నచ్చేదికాదు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు సైతం జరిగేవి. భార్య వీడియోలు, రీల్స్ చూసిన భర్త ప్రవీణ్ మద్యానికి బానిపై భార్యతో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలోనే మార్చి 25న రవీనా ఇంటికి సురేష్ వచ్చాడు. వీరిద్దరినీ చూసిన భర్త ప్రవీణ్‌కు ఒళ్లు మండిపోయింది. వారిని నిలదీయగా రవీనా, ప్రవీణ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అదే రోజు రాత్రి రవీనా, సురేష్.. ప్రవీణ్‌ను గొంతుకోసి హత్య చేశారు. అనంతరం అర్ధరాత్రి 2:30 గంటల ప్రాంతంలో నిందితులిద్దరూ మృతదేహాన్ని బైక్‌పై తీసుకెళ్లి కాల్వలో పడేశారు. సీసీటీవీ ఫుటేజీలో రవినా, సురేష్ బైక్ పై ప్రయాణిస్తున్నట్లు, వారి మధ్యలో ప్రవీణ్ మృతదేహం ఉంచి పారవేసేందుకు వెళ్తుండగా ఈ దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. అనంతరం ప్రవీణ్ ఎక్కడని పలుమార్లు కుటుంబసభ్యులు ప్రశ్నించగా రవీనా పోలీకలేని సమాధానాలు చెప్పసాగింది. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు ప్రవీణ్ కనిపించడంలేదనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన మూడు రోజుల అనంతరం పోలీసులకు కాల్వలో అతడి మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో లభ్యమైంది. ఆ ప్రాంతంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా భార్య రవీనా వ్యవహారం బయటపడింది. ఆ తర్వాత పోలీసులు దర్యాప్తు జరిపి రవినాను తమదైన శైలిలో ప్రశ్నించగా ఆమె నేరం అంగీకరించింది. ఆమెను జైలుకు పంపించారు. పరారీలో ఉన్న ఆమె ప్రియుడు సురేష్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# విజయ్ సేన సర్వే

**మొదటిపేజీ తరువాయి** ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో ఈ సర్వే చేస్తున్నారు. ఇందుకోసం టీవీకే ప్రధాన కార్యాలయం ముద్రించిన ప్రత్యేక ఫారంలోని వివరాలకు అనుగుణంగా ప్రతి ఇంటికి వెళ్ళి వివరాలను సేకరిస్తున్నారు. గత 50 యేళ్ళ ద్రవిడ పార్టీల పాలనలో రాష్ట్రంలో జరిగిన పరిణామాలు? ఏం జరగలేదు? ఈ ద్రావిడ పాలన మీకు నచ్చిందా? నచ్చలేదా? ఒక వేళ నచ్చితే మీకు నచ్చిన అంశాలు ఏంటి? దానికి కారణం ఏంటి? నచ్చలేదు అంటే ఎందుకు నచ్చలేదు? వంటి ప్రశ్నలకు సమాధానాలు అడుగుతున్నారు. అదేవిధంగా హీరో విజయ్ రాజకీయాల్లోకి రావడాన్ని మీరు స్వాగతిస్తారా? లేదా?, విజయ్‌ను ఆదరిస్తూ ఓటు వేస్తారా? రాష్ట్రంలో ప్రభుత్వ మార్పిడికి ఇష్టపడుతున్నారా? వంటి ప్రశ్నలు వేస్తున్నారు. అలాగే, ఆ కుటుంబంలో ఎంతమందికి ఓటు హక్కు ఉంది? మొబైల్ నంబరు తదితర వివరాలను కూడా సేకరిస్తున్నారు. వివరాలను సేకరించి వెళ్ళే ఆ ఇంటి గుమ్మానికి విజయ్ బొమ్మ స్టిక్కర్ అంటిస్తున్నారు. ఈ తరహా సర్వే 234 నియోజకవర్గాల్లోని 68,320 పోలింగ్ బూత్ పరిధిలో నిర్వహించి, పూర్తి వివరాలను ఆ పార్టీ ప్రధాన కార్యాలయానికి అందజేయనున్నారు. ఇదిలావుంటే, వచ్చే ఎన్నికల్లో విజయ్ సొంతంగా పోటీ చేయనున్నారనే ప్రచారం సాగుతోంది. మరోవైపు అన్నాడీఎంకే – బీజేపీ కూటమి ఎన్నికల్లో పోటీ చేయనుంది. అధికార డీఎంకే తన భాగస్వామ్య పార్టీలతో కలిసి పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో విజయ్ సారథ్యంలోని టీవీకే రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై సర్వే చేయిస్తోంది.

# చిక్కుల్లో స్మితా సబర్వాల్

**మొదటిపేజీ తరువాయి** సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగా దీనిపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. పదుల కొద్దీ బుల్డోజర్లతో చెట్లను తొలగిస్తున్నారని, అక్కడున్న జీవరాశులకు ఆశ్రయం లేకుండా చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. చెట్ల తొలగింపునకు సంబంధించిన ఫొటోలు, వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై తెలంగాణ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కొంతమంది ఉద్దేశపూర్వకంగా ఏఐ ఫొటోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడింది. ఈ మేరకు అలాంటి వారిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఇప్పటికే పలువురి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. కొంతమంది బీఆర్ఎస్ నేతలపైనా కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ ఫేక్ ఫొటోలు రీపోస్టు చేశారంటూ తాజాగా నోటీసులు అందించారు.

# వక్ఫ్ పిటిషన్లపై సుప్రీం కీలక వ్యాఖ్యలు



**మొదటిపేజీ తరువాయి** నోటీసులు జారీ చేశారు. రేపు మ.2 గంటలకు మళ్లీ విచారణ చేపడతామని.. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు జవాబు చెప్పాలని సుప్రీం కేంద్రాన్ని ఆదేశించింది. వక్ఫ్ బిల్లు పిటిషన్ల విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. “సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ్ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయి. వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టం. ఇది పలు మార్లు దుర్వినియోగమైంది. అయితే నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు కూడా ఉన్నాయి. హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా. పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా? హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా. ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ్ భూమిలోనే ఉందని అంటున్నారు. చారిత్రక, పురావస్తు ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించడానికి వీలు లేదు’ అని ధర్మాసనం తేల్చి చెప్పింది.

పిటీషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించగా, కేంద్రప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. జేపీసీ(జాయింట్ పార్లమెంటరీ కమిటీ) ద్వారా సంపూర్ణంగా అన్ని వర్గాలతో చర్చలు జరిపామని.. వక్ఫ్ అనేది కేవలం చారిటీకి సంబంధించినది మాత్రమేనని.. హిందూ ధార్మిక సంస్థలను కూడా ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని తన వాదనలు కోర్టు ముందుంచారు. కాగా, కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టం అమలును నిలిపివేయాలని వేసిన పిటిషన్లపై కేంద్రం కేవియెట్ పిటిషన్ వేయడంతో ఇరువైపులా వాదనలను చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది.

# భారీగా పట్టుబడ్డ డ్రగ్స్



**మొదటిపేజీ తరువాయి** సమాచారాలతో వెళ్లి మరీ డ్రగ్స్‌లను స్వాధీనం చేసుకోవడంతో పాటు.. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని పట్టుకుంటున్నారు. డ్రగ్స్ కేసులో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని ఓ పక్క పోలీసులు హెచ్చరిస్తుంటే.. మరోవైపు ఇదేమీ తమకు పట్టవన్న చందంగా డ్రగ్స్ సరఫరాకు పాల్పడుతున్నారు కొందరు వ్యక్తులు. తాజాగా నగరంలో మరోసారి పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడటం సంచలనంగా మారింది. అయితే డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తి గురించి తెలిసి పోలీసులు షాక్ అవ్వాల్సిన పరిస్థితి. ఇంతకీ సిటీలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడింది.. డ్రగ్స్ తీసుకొచ్చిన వ్యక్తి ఎవరు.. ఎక్కడి నుంచి తెచ్చాడో ఇప్పుడు చూద్దాం.

నగరంలోని గచ్చిబౌలి పరిధిలోని శరత్ సిటీ మాల్‌లో పెద్దఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అక్కడ డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం వెళ్లింది. దీంతో ఎంతో రహస్యంగా డ్రగ్స్‌ను పట్టుకునేందుకు అక్కడకు చేరుకున్నారు. ప్రతీ ఒక్కరిపై నిఘా పెట్టారు. చివరకు ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో అతడిని పట్టుకుని సోదాలు జరిపారు. ఆ వ్యక్తి వద్ద భారీ ఎత్తున డ్రగ్స్ లభ్యమైంది. నిందితుడు ఎక్కడి నుంచి వచ్చాడు అనేదానిపై పోలీసులు ఆరా తీశారు. అయితే మాదకద్రవ్యాలతో పట్టుబడ్డ వ్యక్తి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడని.. అంతే కాకుండా ఉత్తరప్రదేశ్ మాజీ సీఎస్ కుమారుడిగా గుర్తించారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అసలు ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకువచ్చాడు.. ఎవరికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడనే దానిపై సంబంధిత అధికారులు ఆరా తీస్తున్నారు. అధికారుల విచారణలో ఎలాంటి విషయాలు బయటకు వస్తాయో వేచి చూడాలి. అయితే ఎక్కడిక్కడ డ్రగ్స్ సరఫరాను అడ్డుకుంటున్నప్పటికి ఎక్కడో చోట ఇలా డ్రగ్స్ పట్టుబడటం పోలీసులకు పెను సవాల్ అనే చెప్పుకోవచ్చు.

# జపాన్ చేరుకున్న సీఎం

**మొదటిపేజీ తరువాయి**



తెలంగాణలో పెట్టుబడుల అనుకూలతలు, సులభతర వాణిజ్య విధానాలను వివరించారు. ఈ నెల 13 నుంచి అక్టోబరు 13 వరకు ఆరు నెలలపాటు జపాన్‌లోని ప్రముఖ నగరం ఒసాకాలో ఎక్స్‌పో–2025 జరుగుతుండగా.. 160కి పైగా దేశాలు ఇందులో పాల్గొంటున్నాయి. ఈ ఎక్స్‌పోలో తెలంగాణ తొలిసారిగా ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేసింది. దీనిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాల గురించి ఈ పెవిలియన్‌లో విదేశీ ప్రతినిధులకు వివరించనున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి బృందం గురువారం జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ (జైకా) ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం కానుంది. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్న హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ ప్రాజెక్ట్ నిర్మాణంలో అతి పెద్ద భాగస్వామ్యమైన ప్రపంచ బ్యాంకులు సాయం అందించాలని కోరనున్నారు. రెండో దశ ప్రాజెక్టులో పార్ట్ –ఏ కింద 76.4 కిలోమీటర్ల మేర ఐదు కారిడార్లను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాయింట్ వెంచర్‌గా దీనిని చేపడుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు రూ.24,269 కోట్లను కేటాయించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 30 శాతం నిధులు రూ.7,313 కోట్లు ఇస్తుండగా, కేంద్ర ప్రభుత్వం 18 శాతం వాటాగా రూ.4,230 కోట్లు భరిస్తుంది.

మరో 48 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం పూచీకత్తుగా ఇచ్చే సావరీన్ గ్యారంటీతో జైకా, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ), న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ), వంటి ఇంటర్నేషనల్ మల్టీ లేటరల్ సంస్థల నుంచి రూ.11,693 కోట్ల రుణాలను సేకరించనున్నారు. మిగతా 4శాతం పెట్టుబడి రూ.1033 కోట్లను పీపీపీ విధానంలో సమకూర్చుకుంటున్నారు. మొదటి దశ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎల్‌అండ్‌టీ సంస్థకు రూ.3 వేల కోట్ల వరకు జైకా రుణ సాయం చేసినట్లు తెలిసింది. అయితే కేవలం 2 శాతం వడ్డీతో రుణసాయం అందించే జైకా నుంచి ఎక్కువ మొత్తంలో రుణాలు సేకరించి ప్రాజెక్ట్‌ను కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జపాన్ టూర్‌లో జైకా ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు.

# ఇన్ఫినిటీ మాల్ లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం

– హాజరైన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ





తొలిఅడుగు, శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 : చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియాను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను చందానగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ.. చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుంటుందన్నారు. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితోపాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయని ఈ కార్యక్రమంలో గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాబీ, నటులు సామ్రాట్, రోల్ రైడా, గాయత్రి భార్గవి, జనార్దన్ మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలిసిన సిద్దిపేట మాల మహానాడు నాయకులు



తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 16 : సిద్దిపేట జిల్లా తెలంగాణ మాల మహానాడు పక్షాన కలిసి చలవతో సన్మానించడం జరిగింది ఎస్సీ కార్పొరేషన్ లో అవినీతికి జరిగిన విషయాన్ని ఎగ్జిక్యూటర్ ఆఫీసర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఆర్థిక అభివృద్ధి ఎదగాలని ఏర్పాటు చేయడం జరిగింది ప్రజలకు స్వయం ఉపాధి పథకాలు ప్రవేశ పెట్టడం యువకులకు బలోపేతం రుణాలు ప్రభుత్వము కొంతమేరకు రాయి తిని మంజూరు చేసి మంజూరు చేసి బ్యాంకు లింకేజీ తో ఎస్సీ కార్పొరేషన్ లోన్ ఇస్తుంది కానీ మన సిద్దిపేట జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ లో తేదీ 14 నాలుగు 2025 రోజున నవతెలంగాణ పత్రికలో దళారి చేతుల్లో బందీ అయిన వార్త రావడం జరిగింది ఇది బాధాకరమైన విషయం దళారి చేతుల్లో బంధీ అయిన దోచుకుంటున్నారు గతంలో ఇద్దరి ఎస్సీ కార్పొరేషన్ గా ఈడీ గా పనిచేసిన వారి ఆధ్వర్యంలో అవినీతి జరిగింది వారి ద్వారా మధ్యవర్తులు ప్రవేశించారు వీరి ద్వారా దళారీ మధ్య ఏర్పడినది గతంలో ఒక ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గా పనిచేసిన సాంఘిక సంక్షేమలో ఆరోపలు వచ్చినయ్ అని ఒక ఈడిని కూడా బదిలీ చేయడం జరిగింది తరువాత వచ్చిన ఈడీలు ద్వారా దళారుల మధ్యవర్తులు వీరు కుమ్ముక్కై ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇప్పిస్తామని చెప్పి నిరుపేద దరఖాస్తుదారులను మోసం చేసినారు కావున ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లుగా గతంలో పనిచేసిన వెళ్లిపోయిన వీరిపై న్యాయవిచరణం జరిపించి సిద్దిపేట జిల్లా కలెక్టర్ వీరిపై చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వము రాజీవ యువ వికాసం పథకాలను ప్రవేశపెట్టినది కావున ఉపాధి కోసము దరఖాస్తు చేసుకున్న వ్యక్తులను నిజంగా లబ్ధిదారులు ఎంపిక చేసి దరఖాస్తు లబ్ధిదారులను గుర్తించాలి అని సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ని కోరినట్లు తెలిపారు. వివిధ మండలాల ఎంపీడీవోలు అందరు కలిసి బ్యాంకు అధికారులతో మాట్లాడి పతి వ్యక్తికి బ్యాంకు రుణం ఇవ్వాలని సమావేశం ఏర్పాటు చేయాలి నిరుపేదలకు బ్యాంకు రుణం ఇవ్వని బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాజీవ యువ వికాసం పథకాలు కోసం ప్రత్యేక శ్రద్ధ వాయించాలి చెప్పడం జరిగింది. ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంటనే స్పందించినాడు నిజమైన లబ్ధిదారికి న్యాయం చేస్తానని చెప్పడం జరిగింది గతంలో కూడా తేదీ, 23/3/2023 రోజున ఎస్సీ కార్పొరేషన్ లో మూడో వ్యక్తి ద్వారా దళారీ వ్యవస్థ నడుస్తుందని ఒకరోజు లెటర్ కూడా ఇవ్వడం జరిగిందని కావున ఇద్దరి ఈడీలను దళారీ మధ్యవర్తులను వెంటనే అరెస్ట్ చేసి నిరుపేదలకు న్యాయం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ గతంలో పనిచేసిన ఇద్దరు ఈడీలపై చర్య తీసుకుని ఎడల హైదరాబాదులో ఎస్సీ కార్పొరేషన్ ఎండికి లెటర్ ఇవ్వడం జరుగుతుంది మరియు సిద్దిపేట జిల్లా నూతనంగా వచ్చిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గారు మధ్యవర్తి దళాల వ్యవస్థ రాకుండా చర్యలు తీసుకొని నిరుపేద దళితులకు న్యాయం చేయాలని ఆశిస్తున్నాము ఇట్లు సిద్దిపేట జిల్లా తెలంగాణ మాల మహానాడు సామాజిక ఉద్యమకారుడు గా మీకు తెలియపరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోదా ది శ్రీనివాస్ జెల్లా మహేందర్ ఆరుట్ల బాలయ్య కటికం రవి పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం గజ్వేల్ లో మెగా హెల్త్ క్యాప్




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 16 : అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి లు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద మెడిసిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి అన్నారెడ్డి లు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు వైద్య సౌకర్యాలతో పాటు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు చికిత్సలు ఉచిత కాన్పులు చేయడం జరుగుతుందని అత్యవసర పరిస్థితులు మాత్రమే హైదరాబాద్ కు తరలించడం జరుగుతుందని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య సంక్షేమ పథకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుఖేందర్ రెడి జంగం రమేష్ గౌడ్ నక్క రేగొండ, గాడి పల్లి శ్రీనివాస్ సమీర్ అజ్గర్ డప్పు గణేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు అందలం

– గిరిజనులకు మంగళం

– అధికారులే గిరిజనేతరులకు అండదండలు





తొలిఅడుగు, మణుగూరు ఏప్రిల్ 16 : మణుగూరు తిర్లాపురం రామానుజవరం రెవిన్యూ విలేజి పరిధిలో 813 ఎకరాలు ఎకరాల సాగు భూములను సింగరేణి అభివృద్ధిలో భాగంగా తీసుకోబోతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇట్టి భూముల విషయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సింగరేణి భూసేకరణ అధికారిగా సుమ ని నియమించారు. రామానుజవరం రెవెన్యూ విలేజ్ పరిధిలో 1970 నాటి సమయంలో ఈ ప్రాంత గిరిజనులకు భూమి లేని నీరు పేదలకు ప్రభుత్వం అసైన్మెంట్ భూములు మంజూరు చేసింది. కొంతకాలం వ్యవసాయం చేసిన తర్వాత నీటి వనరుల ఇబ్బంది వల్ల పంటలు కోల్పోతూ ఉండేవారు. పంటల నష్టాలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదురై సాగు చేయలేకపోయారు. అటువంటి సమయంలో మణుగూరు ప్రాంతానికి వలస వచ్చినటువంటి గిరిజనేతర్లు గిరిజనుల భూములను వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అప్పుడున్న పట్వారి వ్యవస్థ అమాయక గిరిజనులను భయపెట్టి వలస గిరిజనేతరులకు ఆ భూములను కట్టబెడుతూ ఆర్థిక ప్రయోజనం పొందారు. అలా వారి సాగులోకి వెళ్ళిన అసైన్మెంట్ భూములు నేటి వరకు కూడా వాళ్ల చేతుల్లోనే ఉన్నాయి . వీటిపై గత ప్రభుత్వాలు ఎల్ టి ఆర్ కేసులు పెట్టి విచారణ చేసింది అయినా గిరిజనులకు ఎటువంటి న్యాయం జరగలేదు. ఎల్ టి ఆర్ కేసుల్లో కూడా గిరిజనులకు అనుకూలంగా ఆర్డర్స్ వచ్చిన భూముల విషయంలో రెవెన్యూ అధికారులు వాటిని పరిగణలోకి తీసుకోకపోవడమే కాక ఈ భూములను గిరిజనేతరులకు అప్పగించి వాళ్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. సుమారు 150 ఎకరాల భూమిని ఇప్పుడు జరుగుతున్నటువంటి సింగరేణి భూసేకరణలో గిరిజనేతరులు అనుభవదారులుగా ఉన్నారని భూ సేకరణ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు మణుగూరు మండల తహసిల్దార్ వివరణ ఇచ్చారు. ఏజెన్సీ ఏరియాలో ప్రభుత్వ భూములు( అసైన్మెంట్) గిరిజనులకు కాకుండా గిరిజనేతరులకు ఎట్లా వర్తిస్తాయో అని తిర్లాపురం ప్రజలు చర్చించుకుంటున్నారు నాటి నుండి నేటి వరకు రెవిన్యూ రికార్డ్స్ ప్రకారం పట్టాదారులుగా కొనసాగుతూ ఉన్నటువంటి పట్టాదారులు లేదా వారి వారసులను రెవిన్యూ రికార్డ్స్ అనుసరించి అసైన్మెంట్ పట్టాదారుల యొక్క వారసులను ఆయా విస్తీర్ణాల వారీగా ఎల్ టి ఆర్ మరియు 1/70 చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో సాగులో ఉన్నటువంటి వారిని తొలగించి అసైని ఆదివాసీల వారసులను నిర్వాసితులుగా గుర్తించి ఆదివాసీలకు న్యాయం చేయాలి.ఈ విషయంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ భూములు తిర్లాపురం అర్హులైన గిరిజనులకు వర్తించేలా చూడాలని పాయం రామనర్సయ్య కోరుతున్నారు.

# ఈడి ముసుగులో...

# ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ ప్రతీకార చర్యలు

- దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న బిజెపి సర్కార్
- సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ధర్నా

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 16 : ఈడి ముసుగులో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్ష పార్టీలపై ప్రతీకార చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అంక్షారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి అక్రమంగా చార్జిషీట్ దాఖలు చేయడానికి నిరసిస్తూ గజ్వేల్ సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. అధికారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ దుర్మార్గ చర్యలకు ఒడిగడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన చెప్పు చేతల్లో ఉంచుకుంటూ నిర్వీర్యం చేస్తున్న ఆయనకు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో

నిలదీస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై కక్ష తీర్చుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. అయితే 2012 లో అప్పటి బిజెపి ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు చేయగా, 13 ఏండ్ల అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడంలో అంతర్యాన్ని అర్థం చేసుకోవచ్చని అన్నారు. అలాగే ఈనెల 25వ తేదీన నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంపై నిర్ణయం తీసుకుంటామని ప్రత్యేక కోర్టు ప్రకటించిన నాలుగు రోజుల్లోనే చార్జి షీట్ దాఖలు చేసి వేధింపులకు గురి చేయడం సహించరానిదని నిలదీశారు. దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహు ఏర్పాటు చేసిన నేషనల్ హెరాల్డ్ పత్రికను అక్రమంగా సీజ్ చేయడంతో పాటు కేసులు బనాయిస్తే భయపడతారనుకోవడం వారి భ్రమే అవుతుందని స్పష్టం చేశారు. చట్టబద్ధ పాలన ముసుగులో ప్రధాని మోడీ తన అధికారాలను దుర్వినియోగం చేస్తుండగా, కులాలు, మతాలు, ప్రాంతాల పేరిట దేశంలో చిచ్చుపెడుతున్నట్లు విమర్శించారు. అయితే సోనియా గాంధీ, రాహుల్




గాంధీలపై అక్రమంగా బనాయిస్తున్న కేసులపై కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ బాధ్యులు సమీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజక వర్గ బాధ్యులు అజహర్, నేతలు సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, యాదగిరి, నేత నాగరాజు, అంజద్, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, చెప్యాల శేఖర్, సొక్క%శీ% సురేష్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి.



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి, ఏప్రిల్ 16 :పెగడపెల్లి : వరికోతలు ప్రారంభం అయి ఇరవై రోజులు గడిచాయని రైతులు దాన్యాన్ని కేంద్రాలలో కుప్పలు తెప్పలుగా పోశారని అయినా ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం,అధికారులు వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు.జిల్లాలో ఇప్పటివరకు సగానికి పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని కానీ ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల మిల్లర్లు ఆసరాగా చేసుకొని రైతులు ఆరుగాలం పండించిన పంటను 1800 నుండి 2000 లోపు తక్కువధరకు కొనుగోలు చేసి రైతులను నిండా ముంచుతున్నారని అన్నారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు పాక్షికంగా దెబ్బ తిన్నాయని మల్లి అకాల వర్షాలు సంభవిస్తే ఆరబోసిన ధాన్యం కూడా తడిసె ప్రమాదముందని దానివల్ల రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉందని ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## టి ఇ జి ఎ యూనియన్ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరణ

తొలిఅడుగు, జూలూరుపాడు, ఏప్రిల్ 16 : టి ఇ జి ఏ ఆధ్వర్యంలో ఈరోజు డైరీ, క్యాలెండర్ల ను ఆవిష్కరించిన జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి, మెడికల్ ఆఫీసర్ బానోత్ వెంకటేశ్వర్లు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి ప్రారంభించారు. అధికారులు మాట్లాడుతూ ఈ యూనియన్ ద్వారా అనేకులకు ఉపయోగపడే పనులను చేసి అన్ని కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వీరన్న,దరావత్ భాస్కర్,సీతారాములు, బానోత్ నేతాజీ, బానోతు నరసింహారావు, బానోతు రమేష్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూక్యా వీరు నాయక్, మలోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.







## వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ పిలుపు.



తొలిఅడుగు, జూలూరుపాడు, ఏప్రిల్ 16: మండలం కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈయొక్క సమావేశంకు వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ నెల 27న వరంగల్లు లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం సభ పోస్టర్లను కార్యకర్తల సమక్షంలో అవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మరల అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని, మాయమాటలతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.కనీవిని ఎరుగని రీతిలో వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ సభ జరుగుతుందని, ప్రతి గ్రామం నుండి వేలాదిమంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని కార్యకర్తలను కోరారు..

## రైతులు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలి : పాడి కౌశిక్ రెడ్డి.

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 16 : రైతులు పండించిన అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని ఇల్లంతకుంట మండలం మల్యాల గ్రామంలో పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతులు పండించిన అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని ఇల్లంతకుంట మండలం మల్యాల గ్రామంలో పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గింజను కొనుగోలు చేయాలి %-% రైతు ఉత్పత్తులను పూర్తిగా కొనుగోలు చేయాలని అన్నారు. బోనస్‌లో ఆచరణలో నిర్లక్ష్యం ఎన్నికల హామీ ప్రకారం అన్ని వడ్లకు బోనస్ ఇవ్వాలని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం కొన్ని రకాల సన్నం వడ్లకే పరిమితమైంది అన్నారు. నీటి ఎద్దడి %-% నియోజకవర్గంలోని చివరి ఆయకట్ట వరకు నీళ్లు అందాలని పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలోనే కోరినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల వరుసగా నీళ్లు ఇవ్వడం లేదు అన్నారు. రైతుల పొలాలను ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్‌దే %-% రేవంత్ రెడ్డి పాలనలో వ్యవసాయానికి నీరు, కరెంట్ సరఫరా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ పాలనలో గౌరవమైన వ్యవసాయం %-% గత 10 ఏళ్లలో ప్రతి గ్రామానికి నీరు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించిందని అన్నారు. 4.5 లక్షల కోట్లు రైతులకు ఖర్చు చేసిన కేసీఆర్్ౖ రైతుబంధుకు రూ.73 వేల కోట్లు్ౖ రుణ మాఫీకి రూ.29 వేల కోట్లు్ౖ విద్యుత్ సబ్సిడీకి రూ.65 వేల కోట్లు్ౖ విద్యుత్ ఏర్పాటుకు రూ.32 వేల కోట్లు్ౖ మిషన్ కాకతీయ, కాళేశ్వరం



వంటి ప్రాజెక్టులకు రూ.2.71 లక్షల కోట్లు. ధాన్య ఉత్పత్తిలో తెలంగాణ టాప్ %-% 68 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 2.68 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తికి కేసీఆర్ హయాంలో పెరిగింది,

మిల్లర్ల వేధింపులు సహించం %-% కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

10. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలవాలి %-% ఇప్పటికైనా ప్రభుత్వం జాగృతమై, రైతులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ,మాజీ జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ , పి ఎస్ సి ఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ పావని వెంకటేష్ తో పాటు రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

పుస్తకం హస్తభూషణం
మస్తిష్క వికాస సాధనం!

నేటి డిజిటల్ యుగంలో "లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రీడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి జ్ఞానవెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత, తపన కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకోవాలి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు అని నమ్మాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇవ్వాలి. వారు ఇతర ఆసక్తిగల అంశాలకు సంబంధించిన పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి. 'స్వానుభవంతో నేర్చుకున్న వారు అవివేకులు, ఇతరుల తప్పుడు అనుభవాలతో నేర్చుకున్న వారు వివేకవంతులు" అనే నినాదం విన్నాం. "నేను పుస్తకాలు కొన్న తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే సూత్రం పాటిస్తూ పుస్తకాలు కొనడానికి, వ్యక్తిగత లైబ్రరీ నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది, మెదడు చురుకుగా పనిచేస్తుంది. తెలివితో సరైన ఉద్యోగం, సమాజంలో గుర్తింపు దొరుకుతాయి. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో పౌర సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను, జీవన సాఫల్య ఫలితాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోయిన యెడల మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒకటి లేదా రెండు గంటలైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏట వంద వరకు పుస్తకాలు చదువే విధంగా మన జీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసేవారయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి సగటున 10 గంటలు చదివే అలవాటు ఉన్న వారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్ టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్తక పఠనానికి అధిక సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది. అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదా వృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి అలవాటు. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ ముక్క పెట్టి లేదా పేజీ మూల మలిచి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. చదవడానికి నియమ నిబంధనలు, సరైన సమయ సందర్భాలు అనేవి ఏవీ ఉండవు. పాఠకుడికి ఆసక్తి ఉంటే ఎడారిలో లేదా ఎండల్లో కూడా చదవవచ్చు. చదవడం వల్ల మనో విస్తృతి పెరుగుతుంది. సమాజం లోతులు అర్థం అవుతాయి. ఆత్మ విశ్వాసం అపారంగా పెరుగుతుంది. ప్రజాదరణ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. చదివి అర్థం చేసుకున్న విషయాలను ఆచరణలో పెడితే మీ వ్యక్తిత్వం మరింత ఇనుమడిస్తుంది. పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని గుర్తుంచుకోవాలి. చదువును దుకాణంలో కొనడాని వీలు కాకపోవచ్చు, కాని పుస్తకాన్ని చదివి జ్ఞానాన్ని ఆర్జించవచ్చని మరిచి పోరాదు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమస్యల పరిష్కరించాలని వినతి



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎమ్మార్వోకు 03 నెలల పెండింగ్ వేతనాలు, ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రకారంగా ఎఫ్టీఈ మరియు పే స్కేల్ మరియు ఉద్యోగ భద్రత,, హెల్త్ కార్డులు,, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు,, మూడు రమేష్, రవి, భద్రం, హరికిషన్, బాల్యా, నాగమణి, నాగేష్, జగదీష్, నరేష్, లక్ష్మి, షరిప్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి అడుగు ప్రత్యేక కథనం హుజురాబాద్ నియోజకవర్గం రాజకీయాలు ........

తొలి అడుగు దిన పత్రిక ప్రతినిధి అఖిల్ హుజురాబాద్.: రమ్మని నీకు మొక్కితిమా..!?

వేటగాడు వేసిన వలలో చిక్కితిమా.!?

ఒకరు సబ్ స్టేషన్, కానీ, పవర్ ఉండదు.?

ఒకరేమో ఉప్పుసముద్రం ఆ నీరు తాగలేము.!

రమ్మని మీకు మొక్కితిమా..!?

వేటగాడు వేసిన వలలో చిక్కితిమా....

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యలు చెప్పుకునే వేదిక ఎక్కడ.?

ప్రతి గ్రామంలో స్మశాన వేదికలు ఇందుకేనా..?

ఖాతా పూత లేని చెట్టులాగా హుజురాబాద్ నియోజకవర్గం ఉందా.!?

హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎవరో తెలియని పరిస్థితి దాపురించిందా..!?

ఒకరు నోరు తెరిస్తే రీల్స్ అంటాడు.!

ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి రూల్స్ తెల్వనట్టు నటిస్తాడు.!

హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలను గొర్రెలను చేసింది ఎవరు.!?

గొర్రెలను చేసినా పర్వాలేదు కడుపునిండా మేత పెట్టలేక పోతున్నారు.!

సమయం వచ్చినప్పుడు కసాయి వాడికి అమ్మాలని చూస్తున్నదేవరు..!?

ఎక్కడి సమస్యలు అక్కడనే పేరుకు పోయాయి.

పేదలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందక అల్లాడుతున్నారు.

నాయకుడు లేని నావాలాగా హుజురాబాద్ నియోజకవర్గం.

వాడు చేస్తే వాడి పేరు వస్తది కనుక వాడు చేయకూడదు అనేది ఒక నాయకుడి కుట్ర.

వీడు చేస్తే వీడి పేరే వస్తది వీడు చేయకూడదు అనేదే మరొకరి కుట్ర.

ఇద్దరి కుట్రల వల్ల ఐస్ క్రీమ్ లాగా కరిగిపోతున్న ప్రజలకు అందాల్సిన పథకాలు.

కులాల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఉద్యమ బాట పట్టనున్నారా..!?

రమ్మని నీకు మొక్కితిమా..!?

వేటగాడు వేసిన వలలో చిక్కితిమా.!?

ఏ అవ్వను అడుగు, ఏ అయ్యను అడుగు, ఏ రైతును అడుగు, ఏ రాజకీయ నాయకుడిని అడుగు, ఏ కూలిని అడుగు, ఏ నాలిని అడుగు, లాగు తొడగని బచ్చా గాడిని అడుగు, హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఇద్దరా.? ఒక్కరా.? ఏమి చెబుతారో చూడండి.

హుజురాబాద్ నియోజకవర్గానికి వెలుతురు నేనే అంటారు ఒకరు. హే రామ్....

హుజురాబాద్ నియోజకవర్గానికి చీకటి వాడు అంటారు ఒకరు. హే రామ్...

హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు అమాయకులు అనుకుంటున్నారు ఆ ఇద్దరు.!

వీరి పోకడ ఇలాగే సాగితే తిరిగి ఈటల రాజేందర్ రంగ ప్రవేశం చేయాల్సిందే అంటున్నారు. చేలల్లో చేలకల్లో కూలి నాలి చేసుకునే అమ్మలక్కలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు సౌమ్యులు, బుద్ధి జీవులు. గుణవంతులు విద్యావంతులు రైతులు మేధావి వర్గం రాజకీయ విశ్లేషకులు.

రమ్మని నీకు మొక్కితిమా..!?

వేటగాడు వేసిన వలలో చిక్కితిమా.!?

(ప్రజా సంఘాల నాయకులు,వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, తునికి సమ్మయ్య, మోరి సతీష్, ప్రభాకర్ రెడ్డి, మొగులయ్య, ఇ.వి. ఆర్. నరసయ్యలు స్పందించిన వార్త ఇక చదవండి...)

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రజా ప్రభుత్వం. హామీలు నిలబెట్టుకోలేనిస్థానిక ఎమ్మెల్యే, పాడి కౌశిక్ రెడ్డికి, విజ్ఞాపన పత్రం మీడియా ద్వారా.. ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం



ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు. తెల్లరేషన్ కార్డుల సమస్యలు. హుజురాబాద్ నియోజకవర్గంలో గ్రామసభల్లో,వార్డు సభల్లో, మున్సిపల్ కౌన్సిల్ సభలో గానీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులకు అర్హులైన మధ్యతరగతి కుటుంబాలకు ఇంతవరకు అందించకపోవడం



బాధాకరం, అర్హులైన లబ్ధిదారులు తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ వేలాదిమంది తిరుగుతున్నా అధికారులు ప్రజలకు సమాధానాలు చెప్పలేకపోతున్నారు. ఎప్పుడొస్తాయో.? ఎప్పుడు ఇస్తారో.!? తెలియదు అని అధికారులు దాటవేసే సమాధానాలు చెప్పడం వల్ల, అయోమయంలో నిత్యం పిట్టకు పెట్టినట్టు ఎదురుచూస్తున్నారు లబ్ధిదారులు. ఇలాంటి పరిస్థితిని చూడడానికి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉన్నాడా.? లేదా ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన ఎమ్మెల్యే ఉన్నాడా.? ఎవరు వీరిని పట్టించు కోవడం లేదని తెలుస్తుంది. వేసవి కాలంలో నిత్యం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో గుంపులు గుంపులుగా చావలేక బ్రతకలేక గడియ గడియకు నీళ్లు తాగుతూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు, మీరు ఉండి ఏమి ప్రయోజనం.? అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాము. సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము లేకపోతే తప్పుకోవాలని ప్రజల తరుపున హెచ్చరిస్తున్నాం,నెల రోజులైనా లబ్ధిదారులకు అందకపోవడం బాధాకరం, ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం ప్రకటించింది, కానీ అధికారులు మాకు ఎలాంటి సమాచారం లేదని తెలియపరుస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోడు. ఎలక్షన్లలో ఆయన ఇచ్చిన హామీలు నిలబెట్టుకోడు, మీ హామీలు ఏమైనాయి.? వాటికి సమాధానం లేదు. పరిష్కారం లేదు. స్థానిక కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు పట్టించుకోరు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోడు. ప్రజలు ఆగమాగంగా ఎదురుచూస్తున్నారు. ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని హుజురాబాద్ నియోజకవర్గంలోనీ ప్రభుత్వ అధికారులు చావు కబుర్లు చల్లగా చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి హుజరాబాద్ నియోజకవర్గ ప్రభుత్వ అధికారులకు ఆదేశాలిచ్చి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందించవలసిందిగా ప్రజా సంఘాల నాయకులము డిమాండ్ చేస్తున్నాం, స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబులు మీ కొట్లాటలు పక్కకు పెట్టి ప్రజల తరఫున కలగజేసుకొని హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని. పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామంటూ.. హుజరాబాద్ ప్రజల తరపున ప్రజా సంఘాల నాయకులు ఇటు రాజకీయ నాయకులకు అటు ప్రభుత్వ అధికారులకు విన్నవిస్తూ సోషల్ మీడియాలో వారు, వారి డిమాండ్ ను ప్రకటించారు. ప్రకటించిన వారు.వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, తునికి సమ్మయ్య, మోరే సతీష్, ప్రభాకర్ రెడ్డి, మొగులయ్య, ఇ.వి.ఆర్. నరసయ్య తదితరులు సంయుక్తంగా పోస్ట్ చేశారు.



# వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 16 : వసతి గృహాల్లో మిషన్ భగీరథ గ్రిడ్ కార్యనిర్వహణ ఇంజనీర్ కార్యాలన్నీ తనిఖీ వసతి గృహాల్లో విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ పరిధిలోని కేసి క్యాంప్ వద్దగల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు విద్యార్థులు ఎస్-ఏ-2 హిందీ పరీక్షలు రాస్తుండడంతో వసతుల ఏర్పాట్లపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లోని గదులను, డైనింగ్ హాల్, కిచెన్ ను సందర్శించారు అని సిబ్బందికి సూచించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

మిషన్ భగీరథ గ్రిడ్ పరిశీలన..

మిషన్ భగీరత గ్రిడ్ కార్య నిర్వహణ ఇంజనీరింగ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి సందర్శించారు. ఇంట్రా, డివిజన్, గ్రిడ్ కార్యాలయ గదులను, ల్యాబ్ ను పరిశీలించారు. వేసవి కాలం దృష్ట్యా మిషన్ భగీరథ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి సరఫరలో సమస్యలు వేణు వెంటనే పరిష్కరించాలని సూచించారు. పురపాలక సంఘం కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో పొడి చెత్తను సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఆర్డీవో రమేష్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, రిసోర్స్ పర్సన్లు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 16 : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన వీణవంక మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి వీణవంక మండలం మాజీ అధ్యక్షులు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా వీణవంక మండలం లో రైతు సోదరుల సౌకర్యార్థం సబ్ మార్కెట్ యార్డ్ తో పాటు నిధుల మంజూరు చేయవలసిందిగా చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను కోరారు స్పందించిన చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ వీణవంక మండలలో రైతు సోదరుల సౌకర్యార్థం సబ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం పాటు నిధుల విషయమై రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లి సబ్ మార్కెట్ యార్డ్ నిర్మాణంతోపాటు నిధుల మంజూరుకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ




తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 16 : ఈరోజు నెల్లుట్ల గ్రామంలో ఏప్రిల్ 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే 25 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల రాహుల్ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ చౌదర్పల్లి శేఖర్ , గండి యాదగిరి , సుధీర్ పాల్గొని బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 27వ తేది నా జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ జనోతుల సుధీర్ రెడ్డి లింగమూర్తి రావుల మల్లికార్జున్ ఎండి ఆజం ఎండి రియాజ్ ఎండి అక్బర్ నల్ల కుమార్ జెగ్గం అశోక్ మారబోయిన చందు ఎదునూరి నరేష్ దామరుప్పుల దశరథ బండి రాజు మారబోయిన శేఖర్ చిటూరి అమృత్ దామర లక్ష్మణ్ తదితరులు పాలుగోన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత కు సన్మానం..

- సన్మానం చేస్తున్న కొమ్ము విజయ్ కుమార్



తొలి అడుగు, కొండపాక, ఏప్రిల్ 16 : కొండపాక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన జయంతోత్సవాల కార్యక్రమంలో భాగంగా .. రవీంద్ర భారతి హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సుమారు విద్యార్థి దశ మొదలుకొని 24 సంవత్సరాలుగా క్రియ శీలమైన పాత్ర పోషిస్తూ ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం కోసం సుదీర్ఘ కాలం పాటు ఉద్యమంలో పాల్గొన్న లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ సిద్దిపేట జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి జాతీయ నేత లింగంపల్లి శ్రీనివాస్ ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి దళిత రత్న ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమాతరి బాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పుట్ల యేసు, కన్వీనర్ పుట్ల ప్రసాద్, పొన్నాల రాజేష్, కన్వీనర్ ముత్యాలు యాదగిరి, సామ్రాట్ ప్రకాష్ మాదిగ ఎంఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, పిన్నింటి శ్రీహరి ఎమ్మెస్పి సీనియర్ నాయకులు, లింగంపల్లి రాకేష్ ఎమ్మెస్సార్ జిల్లా కోకన్వీనర్, మరియు పుట్ల యేసు, బొడ్డు బాలరాజు, కొమ్ము భాను తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అరటిపండ్లు పంపిణీ



తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 16 : జనగామ పట్టణానికి చెందిన సంతోష్ పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసరమడ్ల లోని అతిథి స్వగృహం చిన్న పిల్లల ఆశ్రమం వద్ద రోడ్డ వెంకటేష్ చిన్న పిల్లల మధ్య కేక్ కట్ చేసి అరటిపండ్లు మరియు బిస్కెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించి తన మిత్రుడిని స్మరించుకోవడం జరిగింది. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ సంతోష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మ ఫౌండేషన్ టీం తరఫున సహాయం ఎంత అనే కాకుండా అనాథ బాల బాలికల మధ్య జరుపుకోవడం వాళ్ళ మధ్యలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి బర్త్డే జరుపుకోవడం ఇప్పుడు ఉన్న యువతకు స్ఫూర్తిదాయకం బావి భారత పౌరులకు నేనున్నానని అండగా నిలబడి వారి మధ్యలో జరుపుకోవడం చాలా మంచి కార్యక్రమం ఇలాంటి కార్యక్రమాలు యువత ప్రజ లు ముందుకు తీసుకువెళ్లాలని కోరుతూ మీ అమ్మ ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తిక్, బొల్లం రాకేష్, విక్కీ, తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు ఏరియా సింగరేణి సివిల్ బిల్లులు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్న కాంట్రాక్టర్లు



తొలిఅడుగు,మణుగూరు ఏప్రిల్ 16: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిఎం కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామచంద్రన్ మాట్లాడుతూ గత ఏడు నెలలు ఉండి కాంట్రాక్టర్ల బిల్లుల విషయంలో అకౌంట్ సెక్షన్ కావచ్చు కొత్తగూడెం ఆడిట్ విభాగం కావచ్చు కాంట్రాక్టర్ల బిల్లులు విషయంలో తీవ్ర జాప్యాన్ని నివారించాలనారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఏడో తేదీ లోపు పేమెంట్ చేయకుంటే అధికారుల నుండి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని ఇబ్బందులు పెడుతున్నారు. మాకు సంబంధించిన బిల్లులు అకౌంట్స్ నుండి ఆడిట్ కి పోయి వచ్చేలోపు 10 నుండి 15 రోజులు పడుతుంది తదుపరి బిల్లుల కోసం ఎకౌంట్స్ కి వెళ్ళగా ఎకౌంట్స్ వాళ్లు ఫండ్స్ లేవు అంటున్నారు. కాంట్రాక్టుల బిల్లుల విషయంపై సింగరేణి యాజమాన్యం తగు చర్యలు తీసుకొని బిల్లులు సకాలంలో అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న కాంట్రాక్టర్లు కొమురయ్య, మురుగన్,సుబ్బారెడ్డి,సాయిబాబా,కృష్ణ,దొమ్మటి రవి, వెంకట్రావు,కృష్ణ, తదితర కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# మామిడి నేలబడి..

- భారీ వర్షంతో పాటు ఈదురుగాలి చేసింది నష్టం మిగిల్చిద్ది అన్నదాతలు కన్నీటి కష్టం..
- వడగండ్ల వానతో రాలిన మామిడి కాయలు.. కూలిన కోళ్లపారం షెడ్డు.





తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : కొందుర్గ్ మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో వనగండ్ల వర్షం గాలి కారణంగా భారీ నష్టం జరిగింది..గాలివాన కారణంగా మామిడి తోటల మామిడికాయలు కింద పడి తీవ్రంగా దెబ్బతిన్నాయి. గాలికి విరిగిపడి కోల్లపారం రేకుల కింద పడి పూర్తిగా పాడయ్యాయి. ఈ ఘటనతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది..ఇప్పుడే పంట దిగుబడి ఆశిస్తూ ఎదురుచూస్తున్న రైతులు గుండె పట్టుకొని కూర్చోనాల్సిన పరిస్థితి ఏర్పడింది..అధికారులు తక్షణమే స్పందించి నష్టాన్ని అంచనా వేసి, రైతులకు పరిహారం అందజేయాలని గ్రామస్థులు, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

# షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ అదనపు జిల్లా కోర్టు నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ఇదే నెల 11వ తేదీన షాద్ నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో గెలిచినటువంటి అభ్యర్థుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఈ రోజు షాద్ నగర్ బార్ అసోసియేషన్ హాలు లో జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నర్వ వేణుగోపాల్, ఉపాధ్యక్షునిగా చీపిరి చంద్ర శేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా అంతారం నర్సింలు, లైబ్రేరియన్ సెక్రటరీగా బొమ్మగల్ల రమేష్, కోశాధికారిగా లింగం గౌడ్, ఎడి రిప్రజెంటేటివ్ గా జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఎండి రహీముద్దీన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లుగా పబ్బే శ్రీశైలం, రెవెల్లి విజయ్ కుమార్ గౌడ్,ఎం.విజయ్ భాస్కర్, బేరీ శ్రీనివాస్, పత్లవత్ రూప సింగ్ షాద్ నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. మాజీ బార్ అసోసియేషన్ కమిటీ నూతన కమిటీ కి తమ తమ బాధ్యతలను అప్పగించారు.

నూతన అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ కు సీనియర్ న్యాయవాదుల సహాయ సహకారాలు ఉండాలని అలాగే ఇప్పటి వరకు ఉన్న మాజీ బార్ అసోసియేషన్ కమిటీ చాలా బాగా పనిచేసిందని, న్యాయవాదుల సంరక్షణకు, సమస్యలకు పూర్తి తోడ్పాటు అందించిందని, అలాగే మేము కూడ న్యాయవాదుల మన్ననలు పొందే విధంగా పనిచేస్తామని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తామని అన్నారు. ఇందు కొరకై ప్రతీ ఒక్కరూ తమ సహాయ సహకారాలు మరియు అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా నూతన కమిటీ పై ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, న్యాయవాదుల అభివృద్ధికి పాటుపడతామని తెలియజేసారు. జనరల్ సెక్రటరీ గుండుబావి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్ లో అడ్వకేట్ లకు ఎలాంటి సమస్యలు, పిర్యాదులు ఉన్న కమిటీ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని న్యాయవాదులకు హామీ ఇచ్చారు. ఎలక్షన్ ఆఫీసర్ ఎం.డీ. ఖలీల్ మరియు చిర్రా మధుసూదన్ రావు లు ఎలక్షన్ ఎలాంటి అవకతవకలు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు నూతన కమిటీ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రమాణ స్వీకార అనంతరం గవర్నింగ్ బాడీ సభ్యులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు జాతిపిత మహాత్మా గాంధీ లకు పూలమాలలు వేసి నమస్కరించడం జరిగిందని నూతన బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండు బావి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు..

# ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్..

- ముఖ్య అతిధులుగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు
- శుభాకాంక్షలు తెలియ జేసిన ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా ఎనికైన దాసోజు శ్రవణ్ కుమార్ ఈరోజు శాసన మండలిలో చైర్మన్ గుత్తా సుకెందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియచేశారు ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగారకుంట నవీన్ కుమార్ రెడ్డి దాసోజు శ్రవణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియ జేస్తూ శాసనమండలిలో ప్రజా ప్రయోజనాల కోసం కలిసి పనిచేద్దాం అని శుభాకాంక్షలు తెలియ జేశారు..

# లింగరాజు పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం సమావేశం



తొలి అడుగు వలిగొండ, ఏప్రిల్ 16 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజుపల్లి లో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ గోలనుకొండ శోభ ఆధ్వర్యంలో పోషణ పక్షం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సెక్టార్ సూపర్వైజర్. గోద ధనమ్మ మరియు శ్రీ సాధికారిక భార్గవి పాల్గోని మాట్లాడుతూ గర్భిణి అని తెలియగానే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు వచ్చే వరకు వేయి రోజుల్లో అదే గోల్డెన్ డేస్ అంటారని అన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడు నమోదైనప్పుడు బరువు కంటే డెలివరీ టైం వరకు 12 నుండి 14 కేజీల బరువు పెరగాలి ఐరన్ టాబ్లెట్లు క్యాల్షియం టాబ్లెట్లు మంచి పోషకాహారం గల ఫుడ్ తీసుకోవాలని మనకు అందుబాటులో దొరికే ఆకుకూరలు ఖర్జూరాలు ఐరన్ లభిస్తుంది క్యాల్షియం పాలు, గుడ్లు, చేపలు అలాగే ఆకు కూరలు తక్కువ ఖర్చులతో ఎక్కువ లాభాలు అందించే కూరగాయలు లభిస్తున్నాయి వాటిలో ఎన్నో మనకి అందుబాటులో లభించే కూరగాయలు ఐరన్ క్యాల్షియం విటమిన్స్ లభిస్తాయి కడుపులో బిడ్డ కు తల్లికి సరిపడా ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ బరువు పెరిగితే బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్టు అంగన్వాడిలో వండి పెట్టే ఆకుకూరలతో పప్పు గుడ్డు పాలు ప్రతిరోజు అంగన్వాడి కి వచ్చి తినాలని అన్నారు. అలాగే బాలింత కూడా ఐరన్ టాబ్లెట్ , క్యాల్షియం తప్పకుండా ఆరు నెలల వరకు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో అంగన్వాడి టీచర్లు సునీత, వసంత ,బాల విజయ,కలమ్మ ,పుణ్యవతి, మహేశ్వరి ,శ్రీలత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో వైసిపి పిటిషన్ పై హర్షం...



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 16 : మండపేట వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వైసిపి పిటిషన్ దాఖలు చేయడం పై మండపేట ముస్లిం మైనారిటీ వైసీపీ కన్వీనర్ షేక్ గౌస్ మొహిద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సీపీ ముస్లింల పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మైనార్టీలకు వ్యతిరేకంగా కేంద్రం ఈ చట్టాన్ని రూపొందించడంతో పిటిషన్ దాఖలు చేసిందని పేర్కొన్నారు. పార్లమెంట్లో కూడా ఈ బిల్లును వ్యతిరేకించి మైనార్టీ సమాజానికి జగన్ అండగా ఉన్నారని తెలిపారు. కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కూటమి ప్రతినిధులు మద్దతుగా ఉంటూ వక్ఫ్ బిల్లు ఆమోదం తెలపడం బాధాకరమన్నారు. వైసిపి అధికారంలో లేకపోయినప్పటికీ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముస్లింల పట్ల చూపుతున్న కక్షపూరిత చర్యలను అడ్డుకొని ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ముస్లింలకు సపోర్టుగా ఉంటానని ఇచ్చిన హామీ ఎక్కడ నిలబెట్టుకున్నారని ప్రశ్నించారు. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింల మనోభావాలు దెబ్బతింటాయని తెలిసి కూడా ద్వంద వైఖరిని ప్రదర్శించడం చూస్తుంటే ముస్లిం మైనార్టీలకు ఏవిధంగా అన్యాయం చేస్తున్నారో తేటతెల్లమ వుతుందన్నారు. వైయస్ఆర్ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ను కొనసాగిస్తూ 2019-24 మధ్య కాలంలో వైసిపి ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో 350 మందికి పైగా ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర చరిత్రలో రాజకీయ సాధికారత కల్పించిన ఘనత దక్కిందన్నారు. మండపేట మార్కెట్ వ్యవసాయ కమిటీ ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రతి కమిటీలో ముస్లింలకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని ప్రస్తుత కూటమి పాలనలో మండపేట వ్యవసాయ కమిటీలో ముస్లింలకు ప్రాధాన్యతను ఇవ్వకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. సుప్రీం కోర్టులో ముస్లింలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## ఏప్రిల్ 18న ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

తొలి అడుగు, వలిగొండ, ఏప్రిల్ 16 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల హక్కులకై గత 7సంవత్సరాలుగా ఎన్నో సార్లు ప్రభుత్వానికి తెలిపే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. కావున జూన్ 2 వరకు ఉద్యమకారులను గుర్తించి మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు,250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల రూపాయల పింఛన్ , ఇవ్వాలని ఏప్రిల్ 21 ఉద్యమకారుల ప్లీనరీ నిర్వహిస్తున్నారు. కావున ఉద్యమకారులు తమ వద్ద ఉన్న ఉద్యమ చరిత్రకు సంబంధించిన ప్రతులను జిరాక్స్ తీసుకొని 2025 ఏప్రిల్ 18 రోజున రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.



## జమ్మికుంటలో మరో ఘోరా రోడ్డు ప్రమాదం



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 16 : జమ్మికుంట: బుధవారం జమ్మికుంటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఫంక్షన్ హాల్ నుంచి బైక్పై తిరిగి వస్తున్న వ్యక్తి ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే... జమ్మికుంట పట్టణానికి చెందిన పెరుమండ్ల సుధాకర్ (42), బంధువుల పెళ్లికి హాజరయ్యేందుకు దినేష్ ఫంక్షన్ హాల్కు వెళ్లాడు. కార్యక్రమం ముగిసిన అనంతరం హుజురాబాద్ రోడ్ ద్వారా జమ్మికుంటకు తన బైక్ (హీరో హోండా ప్యాషన్)పై తిరిగి వస్తుండగా, బజాజ్ షోరూమ్ సమీపంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ (టీఎస్ 22 ఎ% 7909) అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ ఓవర్టేక్ చేయబోయి, సుధాకర్ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సుధాకర్ ట్రాక్టర్ టైర్ కింద పడిపోవడంతో తలకి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి అక్క కందుల సరోజన జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణను కలిసిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 16 : కొత్తపేట శాసనమండలి విపక్ష నేత, మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ గారిని బుధవారం విశాఖపట్నం నందు ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు , సాలువాలతో సత్కరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారు. ఆయనతోపాటు బొత్స సత్యనారాయణ గారిని కలిసిన మాజీ అమూడా చైర్మన్, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్ రాజు గారు, కొత్తపేట మండల ఎంపీపీ మార్గన గంగాధర్ రావు గారు, కర్రి నాగిరెడ్డి గారు, కొవ్వూరి సుధాకర్ రెడ్డి గారు, మాగాపు చక్రవర్తి గారు, బెజవాడ నారాయణరావు గారు, తేతలి సత్తిరెడ్డి గారు , తదితర నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు

## సుదీర్మన్ కప్ బరిలో సాత్విక్-చిరాగ్



తొలి అడుగు : ఈనెల 27నుంచి చైనా వేదికగా జరిగే సుదీర్మన్ కప్ బరిలో భారత స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి బరిలో దిగనున్నారు. మొత్తం 16జట్ల మధ్య జరిగే ఈ టోర్నమెంట్కు 14మంది షట్లర్లతో కూడిన భారత జట్టు బరిలోకి దిగుతోంది. భారత పురుషుల డబుల్స్ జోడీకి 11వ సీడ్ దక్కింది. గత వారం జరిగిన బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్షిప్లో సాత్విక్-చిరాగ్ జోడీ గాయం కారణంగా బరిలోకి దిగలేదు. ఇక మహిళల డబుల్స్లో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ కాంటినెంటల్ ఛాంపియన్షిప్ బరిలో దిగుతున్న నేపథ్యంలో ఈ టోర్నీలో ఈ జోడీ బరిలోకి దిగడం లేదు. ఏప్రిల్ 27నుంచి మే 4వరకు చైనాలోని షియామెన్ వేదికగా సుదీర్మన్ కప్ టోర్నమెంట్ జరగనుంది. లక్ష్యసేన్, హెచ్ఎస్ ప్రణరు, పివి సింధు, అనుపమ ఉపాధ్యాయ, హరిహరన్-రూబన్ కుమార్, సృతి మిశ్రా-ప్రియా, తానీసా క్రాస్టో-ధృవ్ కపిల, ఆద్యావరియత్-సతీశ్ కుమార్

## ఒలింపిక్స్‌లో క్రికెట్..?



తొలి అడుగు : లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్ క్రీడలలో క్రికెట్ రీఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మ్యాచ్‌ల వేదికలు కూడా ప్రకటించారు. 128 సంవత్సరాల తర్వాత క్రికెట్ ఒలింపిక్స్లో తిరిగి వస్తోంది. దీని కింద, పురుషులు, మహిళల విభాగాలలో ఆరు జట్లు ఒక్కొక్కటిగా పాల్గొని బంగారు పతకం కోసం పోటీపడనున్నాయి. లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ నిర్వాహకులు ఏప్రిల్ 15న దక్షిణ కాలిఫోర్నియాలోని పోమోనాలోని ఫెయిర్‌గ్రౌండ్స్‌లో క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపారు. క్రికెట్ మ్యాచ్‌ల కోసం ఇక్కడ తాత్కాలిక స్టేడియం నిర్మించారు. ఒలింపిక్స్ తర్వాత ఈ స్టేడియం తొలగిస్తారు. లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు క్రికెట్ వేదిక ప్రకటనపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కూడా స్పందించింది. ఈ క్రీడల్లో క్రికెట్ విజయం కోసం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో కలిసి పనిచేస్తానని ఐసీసీ చైర్మన్ జై షా అన్నారు. '2028లో లాస్ ఏంజెల్స్‌లో క్రికెట్ వేదిక ప్రకటనను మేం స్వాగతిస్తున్నాం. ఎందుకంటే ఇది ఒలింపిక్స్‌లో మన క్రీడను తిరిగి చేర్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగు' అని షా అన్నారు. క్రికెట్ చాలా ప్రజాదరణ పొందిన క్రీడ అయినప్పటికీ, ఒలింపిక్స్‌లో టీ20 ఫార్మాట్‌లో ఆడించనున్నారు. సాంప్రదాయ సరిహద్దులను దాటి వెళ్లడానికి ఇది ఒక గొప్ప అవకాశం అవుతుంది. ఇది కొత్త వీక్షకులను తీసుకువస్తుంది. ఒలింపిక్స్‌కు ఆరు జట్లను ఎలా ఎంపిక చేస్తారనేది ఇంకా నిర్ణయించలేదు. కానీ, ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-5 జట్లు నేరుగా ప్రవేశించవచ్చని, ఒక జట్టు ఆతిథ్య అమెరికా నుంచి వచ్చే అవకాశం ఉందని అర్థం చేసుకోవచ్చు. గత కొన్ని సంవత్సరాలుగా, క్రికెట్ బహుళ క్రీడా ఈవెంట్లలో కనిపించింది. ఒలింపిక్స్‌కు ముందు, ఆసియా క్రీడలలో, ఇటీవల కామన్వెల్త్ క్రీడలలో క్రికెట్ మ్యాచ్‌లు జరిగిన సంగతి తెలిసిందే.

## కాలర్ ఎగరేసుకుంటూ వచ్చాడు.. అంపైర్ దెబ్బకు ఊహించని షాక్

తొలి అడుగు బ్యాట్‌ను తనిఖీ చేసే విధానం గతవారం నుంచే ఐపీఎల్ 2025లో ప్రారంభమైంది. దీని కింద మొదటగా రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో షిమ్రాన్ హెట్మెయర్, నితీష్ రాణాల బ్యాట్‌లను పరీక్షించారు. ఈ క్రమంలో ఓ బ్యాటర్ బ్యాట్ టెస్ట్‌లో విఫలమయ్యాడు. 2025లో, పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు చెందిన అన్రిక్ నార్కియా తన బ్యాట్‌ను మార్చవలసి వచ్చింది. అన్రిక్ నార్కియా బ్యాట్ వెడల్పు ఎక్కువగా ఉండటం వల్ల అంపైర్ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. అతిన బ్యాట్ బీసీసీఐ రూల్స్‌కు అనుగుణంగా లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో మైదానంలోని అంపైర్లు నార్కియాను బ్యాట్ మార్చమని కోరారు. ఈ సంఘటన కేకేఆర్ ఇన్నింగ్స్ 16వ ఓవర్ ప్రారంభంలో జరిగింది. తరువాత కోల్‌కతాకు చెందిన రహ్మానుల్లా గుర్బాజ్ అన్రిక్ నార్కియాకు రెండవ బ్యాట్ అందించాడు. బ్యాట్‌ను తనిఖీ చేసే విధానం గత వారం నుంచే ఐపీఎల్ 2025లో ప్రారంభమైంది. ఇందులో భాగంగా మొదటగా రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో షిమ్రాన్ హెట్మెయర్, నితీష్ రాణాల బ్యాట్‌లను టెస్ట్ చేశారు. ఆ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా బ్యాట్‌ను మైదానంలో కొలిచారు. ఇటువంటి పరిస్థితిలో, నార్కియా పరీక్షలో బ్యాట్ విఫలమైన మొదటి బ్యాటర్‌గా తేలాడు. నార్కియా కొత్త బ్యాట్ వచ్చే వరకు ఆట ఆగిపోయింది. ఆ తర్వాత వెంటనే, ఆండ్రీ రస్సెల్ బౌల్డ్ అయ్యాడు. పంజాబ్ కింగ్స్ జట్టు ఐపీఎల్ చరిత్రలో అతి చిన్న లక్ష్యాన్ని కాపాడుకుంది. గతంలో ఐపీఎల్‌లో, బ్యాట్‌ల మందం, వెడల్పును డ్రెస్సింగ్ రూమ్ లోపలే కొలిచేవారు. నిబంధనల ప్రకారం, బ్యాట్ వెడల్పు 10.79 సెంటీమీటర్ల కంటే ఎక్కువ ఉండకూడదు. బ్యాట్ మందం 6.7 సెం.మీ కంటే ఎక్కువ ఉండకూడదు. అంచు వెడల్పు 4 సెం.మీ కంటే ఎక్కువ ఉండకూడదు. బ్యాట్ పొడవు 96.4 సెంటీమీటర్ల వరకు ఉంటుంది. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా నార్కియా తన తొలి మ్యాచ్ ఆడాడు. అతను చాలా కాలంగా వెన్ను గాయంతో బాధపడుతున్నాడు. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు, అతను మూడు ఓవర్లు బౌలింగ్ చేసి 23 పరుగులకు ఒక వికెట్ తీసుకున్నాడు.